సుదర్శన్‌రావు జీవితం
నేటి తరానికి ఆదర్శం

మన గాంధీ పుస్తకాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావుకు అందజేస్తున్న యస్.రామచంద్రరావు

ఆర్కేపురం, నవంబర్ 21 : సామాజిక స్పృహతో అంటరానితనం పై పోరాటం చేసి దళితులకు ఆలయ ప్రవేశం కల్పించిన సంఘ సంస్కర్త పెంటమరాజు సుదర్శన్‌రావు అని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. స్వాతంత్ర్య సమర యోధులు పెంటమరాజు సుదర్శన్‌రావు జీవితం ఆధారంగా ప్రముఖ సంపాదకులు హెచ్.రమేష్‌బాబు రాసిన మన గాంధీ పుస్తకాన్ని గురువారం ఎస్.ఆర్.ఆర్.ట్రస్ట్ చైర్మన్ యస్.రామచంద్రరావు మంత్రి జూపల్లి కృష్ణారావుకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సుదర్శన్‌రావు మద్యపాన నిషేధ పోరాటంలో చాలా కీలకమైన పాత్రను పోషించారని గుర్తు చేశారు. వారి జీవితం నేటితరం యువతకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో దినకర్, వెన్నల, వేణుగోపాల్‌రావు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని
వెనక్కి తీసుకోవాలి

బంజారాహిల్స్,నవంబర్ 21 డా.బీఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి చెందిన 10 ఎకరాల స్థలాన్ని జేఎన్ఏఎఫ్ఏయూకి కేటాయించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ యూనివర్సిటీ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన కొనసాగుతోన్నది. గురువారం మధ్యాహ్న భోజన విరామసమయంలో ఉద్యోగులంతా నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ డా. వేణుగోపాల్‌రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ చౌరస్తాలో..
ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలి
ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, నవంబర్ 21: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలంగాణ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆదేశించారు. గురువారం చౌరస్తాతోపాటు టీచర్స్ కాలనీ రోడ్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు పక్కన ఉన్న నీటి వాల్వ్, విద్యుత్ స్తంభాలను పక్కకు జరిపించాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసులు నిత్యం పర్యవేక్షణ చేయాలన్నారు. గంటల తరబడి ట్రాఫిక్ జామ్ కావడం వలన ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారన్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ చౌరస్తాలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

సిరిపురం యాదయ్య మున్సిపల్‌గ్రౌండ్‌లో..
సమస్యలు పరిష్కరించాలి

బడంగ్‌పేట, నవంబర్ 21 : బడంగ్‌పేటలో ఉన్న సిరిపురం యాదయ్య మున్సిపల్ గ్రౌండ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ సూర్లగంటి అర్జున్, విశ్రాంత ఉద్యోగ కళ్యాణం నర్సింహ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డిని గురువారం ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. వాక్కింగ్ చేయడానికి ఇబ్బందిగా మారిన వాక్కింగ్ ట్రాక్‌ను బాగు చేయించాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ నుంచి నిధులు కేటాయించి గ్రౌండ్‌ను అభివృద్ధి చేయించాలన్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ఉదయం వాకింగ్ చేస్తున్నారన్నారు. పిల్లలు ఆడుకోవడానికి వీలుండే విధంగా ఏర్పాటు చేయించాలన్నారు. గ్రౌండ్‌లో ఉన్న సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని ఆమె వారికి భరోసా ఇచ్చారన్నారు. ప్రతి రోజు సిబ్బందితో శుభ్రం చేయిస్తామన్నారు.

సిరిపురం యాదయ్య గ్రౌండ్‌లో సమస్యలను పరిష్కరించాలని మేయర్ పారిజాతకు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సూర్లగంటి అర్జున్

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

కాలనీ సంక్షేమ సంఘాలతో మాట్లాడుతున్న టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి

వనస్థలిపురం, నవంబర్ 21 : కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ అన్నారు. గురువారం వనస్థలిపురం డివిజన్‌లోని పలు కాలనీ సంక్షేమ సంఘాలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గం అభివృద్ధికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటేశ్వరరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

'మాలల సింహగర్జన'ను విజయవంతం చేయాలి

లింగోజిగూడ గ్రామంలో మాలల సింహగర్జన సభ కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు

చంపాపేట, నవంబర్ 21: మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో కన్వీనర్ సత్యనారాయణ, యాక్షన్ కమిటీ చైర్మన్ మన్నె శ్రీధర్‌రావు, కన్వీనర్ బల్వంతీరావులు అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధికార ప్రతినిధి పార్శపు శ్రీధర్ ఆధ్వర్యంలో నాయకులు మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని కోరుతూ ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలలు ప్రతి ఇంటి నుంచి కుటుంబ సమేతంగా హాజరై సత్తా చాటాలన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నవంబర్ 1న పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే మాలల సింహగర్జన సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పార్శపు మధు, జీవన్, కట్టా వెంకటేష్, నర్సింహ, రాంబాబు, రాములు, యశ్వంత్, ఆనంద్ రాజ్, రెడ్డి మాల కృష్ణ, నరేష్, ఆనంద్‌బాబు, చింతల సతీష్, కె. శ్రీదర్, వివేక్, శివకుమార్, మదన్‌మోహన్, కోదండ సురేష్ , శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దశల వారీగా పార్కుల్లో మౌలిక వసతులు
కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి

కృష్ణనగర్ పార్కులో బోర్‌వెల్, సివిల్‌వర్క్ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి

మలక్‌పేట, నవంబర్ 21: మూసారాంబాగ్ డివిజన్‌లో ఉన్న పార్కులను దశల వారీగా అభివృద్ధి చేస్తున్నట్లు కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి తెలిపారు. కృష్ణనగర్ పార్కులో రూ. 18 లక్షలతో చేపట్టనున్న బోర్ వెల్, సివిల్ వర్క్ అభివృద్ధి పనులను గురువారం ఆమె అధికారులు, కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లోని చాలా వరకు పార్కులను ఇప్పటికే అభివృద్ధి పరుచటం జరిగిందని, మిగతా పార్కులను కూడా దశల వారీగా అభివృద్ధి చేస్తామన్నారు. అన్ని పార్కుల్లో పచ్చదనాన్ని కాపాడేందుకు బోర్ వెల్‌లు తవ్విస్తున్నట్లు ఆమె తెలిపారు. పార్కులు ఆరోగ్యానికి, ఆహ్లాదానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ప్రవీణ్‌యాదవ్, కాలనీవాసులు నర్సింగ్, అశోక్, సాయిరాం, సందీప్, సూపర్‌వైజర్ జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

పొనుగంటి ప్రకాశ్‌రావుకు డాక్టరేట్ ప్రదానం

సైదాబాద్, నవంబర్ 21 : సామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలు అందించిన వైదేహి సేవాసమితి కార్యదర్శి పొనుగంటి ప్రకాశ్ రావును వరల్డ్ కల్చరర్ ఎన్వీరాన్‌మెంట్ ప్రొటెక్షన్ కమిషన్ (యూఎన్ఓ) సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో అతడిని గౌరవ డాక్టరేట్ బిరుదుతో సత్కరించారు. సైదాబాద్ సరస్వతీనగర్ కాలనీలోని వైదేహి సేవా సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న అనాశ్రిత బాలికల ఆశ్రమం, వైదేహి కౌశిల్లో ఉచిత శిక్షణ కేంద్రం నిర్వహిస్తున్నారు. స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, అనేక మందికి స్ఫూర్తిదాయకంగా ప్రకాశ్ రావు చేస్తున్న సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ బిరుదుతో సత్కరించిన సందర్భంగా గురువారం వైదేహి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని అతడిని అభినందించారు.

గౌరవ డాక్టరేట్ బిరుదుతో ప్రకాశ్‌రావును సత్కరిస్తున్న వరల్డ్ కల్చరర్ ఎన్వీరాన్‌మెంట్ ప్రొటెక్షన్ కమిషన్ ప్రతినిధులు

ప్రభుత్వ భూములు
కబ్జా చేస్తే చర్యలు తప్పవు

శంషాబాద్ రూరల్, నవంబర్ 21: ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చర్యలు తప్పవని శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్ హెచ్చరించారు. గురువారం శంషాబాద్ మండ లం, తొండుపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నం.109లో ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన ట్లు కొన్ని వార్తపత్రికల్లో రావడంతో స్పందించిన తహసీల్దార్ ..తొండుపల్లి రెవెన్యూ పరిధిలో పర్యటించి 109 సర్వే నంబర్‌లో 2.21 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా కాలేదని వివరించారు. సర్వే నిర్వహించి 2 ఎకరాల 21 గుంటల భూమికి బోర్డులు ఏర్పా టు చేస్తామని తెలిపారు. దీంతో పాటు 108 సర్వే నంబర్‌లో 40 ఎకరాల భూమిని గతం లో స్వాతంత్ర్య సమరయోధులకు కేటాచించిన విషయం తెలిసిందే. పరిశీలించిన వారిలో ఆర్ఐ కృష్ణతో పాటు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను
సద్వినియోగం చేసుకోవాలి

కందుకూరులో వడ్ల నాణ్యతను పరిశీలిస్తున్న మాధవరెడ్డి.రమేశ్‌లు తదితరులు

కందుకూరు, నవంబర్ 21 : రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని శంషాబాద్ సర్కిల్ అసిస్టెంట్ రిజిస్టరు మాధవరెడ్డి ,కొనుగోలు కేంద్రాల మానిటరింగ్ అధికారి రమేశ్‌లు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ.. వడ్ల నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. దళారుల ప్రమేయం లేకుండా వారిని నమ్మి మోసపోవద్దని కోరారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ, 2,320, బోనస్ రూ, 500వందలు కలిసి రూ,2,820 చెల్లిస్తున్నామని, అదే విధంగా సాధారణ రకానికి రూ, 2,300లు చెల్లిస్తున్నట్లు చెప్పారు.రైతుల నుండి 580 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు కార్యదర్శి నిమ్మ యాదగిరిరెడ్డి వారికి వివరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆజంపురాలోని టీఎంఆర్ఎస్ సైదాబాద్ బాయ్స్-1 పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సుబీప్‌బాబు

మలక్‌పేట, నవంబర్ 21: పాఠశాలల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయని ప్రిన్సిపాల్ కె.విద్యాసాగర్ అన్నారు. ఆజంపురాలోని టీఎంఆర్ఎస్ సైదాబాద్ బాయ్స్-1 పాఠశాలలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా 5 నుంచి 10వ తగరతి వరకు చదువుతున్న విద్యార్థులకు జనరల్ హెల్త్ చెకప్‌లు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన ఆహార నియమాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఎస్‌కే డాక్టర్ సుదీప్‌బాబు,నర్సింగ్ అధికారి వి.రాజేష్, కో ఆర్డినేటర్ డాక్టర్ నాగరాజు, ఉపాధ్యాయులు జి.స్వాతి, పారిస్, శంకర్, కె.విజయ, గౌసుద్దీన్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, నవంబర్ 21 :ఆస్మాన్ ఘడ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతు పనుల కారణంగా శుక్రవారం వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్ ఘడ్ డివిజన్ డీఈ విష్ణువర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ గౌతం నగర్, 11కేవీ ఎస్‌బీఐ కాలనీ ఫీడర్ల పరిధిలో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 11కేవీ వెంకటాద్రినగర్, 11కేవీ సాయిబాబా టెంపుల్,11కేవీ ద్వారకాపురం ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2: 30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా ఫీడర్ల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పోస్ట్ ఎమ్మెస్సీ డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 21: ఓయూ పరిధిలోని పోస్ట్ ఎమ్మెస్సీ డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సు రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈనెల 28నుంచి నిర్వహించనున్నట్టు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అం దుబాటులో ఉంచినట్టు పేర్కొన్నారు.

సేవా భావంతో పనిచేసినప్పుడే సమాజంలో గుర్తింపు

కాచిగూడ: సేవా భావంతో పనిచేసినప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు,మాజీ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు,సత్యం జన్మదినం సందర్భంగా గురువారం వృద్ధాశ్రమాల్లో అన్నదానాలు చేశారు. అదేవిధంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

భక్తి, శ్రద్ధలతో ..మహాపడి పూజ

మన్సూరాబాద్ డివిజన్ పరిధి కాస్మోపాలిటన్‌కాలనీలో గురువారం కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహాపడి పూజా కార్యక్రమాన్ని భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. నగేష్ గురుస్వామి పర్యవేక్షణలో నిర్వహించిన మహాపడి పూజకు అయ్యప్పస్వాములు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అయ్యప్పను కొలుచుకుంటూ అయ్యప్పస్వాములు ఆలపించిన పాటలతో పూజా ప్రాంగణం మార్మోగింది. అనంతరం అయ్యప్పస్వాములతో పాటు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు. - మన్సూరాబాద్, నవంబర్ 21:

చిరు వ్యాపారులకు న్యాయం చేయాలి

ఫ్రూట్ మార్కెట్ చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేస్తున్న ఫ్రూట్ మార్కెట్ హాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

ఆర్కేపురం, నవంబర్ 21 : గడ్డిఅన్నారం ఫ్రూట్ మార్కెట్ చిరు వ్యాపారుల సమస్యలను పరిష్కరించి తగిన న్యాయం చేయాలన్నారు. గురువారం గడ్డిఅన్నారం ఫ్రూట్ మార్కెట్ హాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొజంజాహి మార్కెట్ నుండి గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్‌లో 35 ఏండ్లుగా చిరు వ్యాపా రం చేసుకుంటున్నామని తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందుల వల్ల మార్కెట్ 2004లో మార్కెట్ అధికారులు తమకు డీ క్లాస్ దుకాణాల ముందు స్థలం కేటాయించారు. 2006లో అకస్మాతుగా అగ్నిప్రమాదం చోటుచేసుకుందని తెలిపారు. ఇంతలో మార్కెట్ యార్డుకు కొత్త కార్యదర్శిని నియమించడంతో అక్కడ చిరు వ్యాపారులు వ్యాపారం చెయొద్దని చెప్పడంతో తాము 2010లో కోర్టును ఆశ్రయించామని చెప్పారు. కోర్టు నుండి ఎటువంటి ఆదేశాలు జారీ చేయకముందే మార్కెట్ అధికారులు మా దుకాణాలను కూల్చివేశారన్నారు. కొన్ని నెలల తరువాత మార్కెట్ అధికారులు తమను పిలిపించి కోర్టులో కేసు విత్‌డ్రా చేసుకుంటే పర్మినెంట్ దుకాణాలు ఇస్తామని చెప్పడంతో తాము కోర్టు కేసును విత్‌డ్రా చేసుకున్నామని, ఇప్పటి వరకు ఎలాంటి దుకాణాలు తమకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ కమిటీ ప్రతినిధులు, అధికారులు తమకు తగిన న్యాయం చేయాలని కోరారు. గడ్డిఅన్నారం ఫ్రూట్ మార్కెట్ హాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ మొయినుద్దీన్, సెక్రటరీ కసిరెడ్డి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు ఎల్.రాజు,ప్రధాన కార్యదర్శి కె.కృష్ణ, కోశాధికారి షంషుద్దీన్, మహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ షరీఫ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి
ప్రతిభ పరీక్షలు విద్యార్థులకు మేలు

మండల కేంద్రంలోని నోబుల్ హైస్కూల్‌లో పరీక్ష పత్రాలను ఆవిష్కరిస్తున్న నరసింహ తదితరులు

కందుకూరు, నవంబర్ 21 : విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని మండల విద్యాధికారి నరసింహ తెలిపారు.చిన్నప్పటి నుంచి శాస్త్రీయ దృక్పథం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ప్రతిభ పరీక్షలు ఎంతగానో దోహదడుతాయన్నారు. మండల టీఎస్ యూటీఫ్, జనవిజ్ఞాన వేదికలు సంయుక్తగా నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ ప్రతిభ పరీక్షలను మండల కేంద్రంలోని నోబుల్ హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ పరీక్షల్లో కందుకూరు,తిమ్మాపూరు, నోబుల్ ,మాడల్ స్కూల్ , పులిమామిడి, ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులు పాల్గొని పరీక్షలు రాశారు. వారిలో అభిరామ్, చరణ్,నవ్య,శ్రీచందన, దీక్షిత, సంజన, విష్మేశ్, ప్రభాస్, హర్ష. జగదీశ్, దనుశ్, శ్రీకాంత్‌లు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో కందుకూరు కాంప్లెక్స్ హెచ్ఎం, అంజయ్య, బాలికల పాఠశాల హెచ్ఎం కవిత, మండల టీఎస్ యూటీఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవి, డాక్టరు బుగ్గ రాములు, నోబుల్ హైస్కూల్ హెచ్ఎం బైరు కొండల్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కందుకూరు, నవంబర్ 21: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఊవ్ ఉద్యమకర్త రామక్రిష్ణ తెలిపారు. మండల పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్య జీవితంలో పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్లు, చెత్తా చెదారం ఎక్కడబడితే అక్కడ వేయడం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని తెలిపారు. ఇండ్లల్లో ,పాఠశాలలో వాడే పాత నోట్ పుస్తకాలు, పాస్టిక్ కవర్లు, బయట వేయవద్దని కోరారు. వాటిని మా సంస్థకు అప్పగించినట్లైతే రీ సైక్లింగ్ చేసి కొత్త నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ శర్మ, ఉపాధ్యాయులు వెంకటేశం,గ్లోరీ, కరుణాకర్, ఎండీ అబ్దుల్లా, డాక్టరు ఎండీ బషీర్, జూనియర్ అసిస్టెంట్ సర్వర్, హనునొద్దిన్,శ్రీశైలం, విద్యార్థులు పాల్గొన్నారు.

హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల పరీక్ష తేదీల మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 21: ఓయూ పరిధిలోని హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల (బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ) పరీక్ష తేదీలను మార్చినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సుల మొదటి, మూడు, ఐదో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈనెల 30వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు గతంలో ప్రకటించామని, పరీక్షలను అదే రోజు నుంచి నిర్వహిస్తున్నప్పటికీ, వివిధ పరీక్ష తేదీలను మార్చినట్టు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుడొచ్చని సూచించారు.

ఎంఈ, ఎంటెక్ కోర్సుల
పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 21: ఓయూ పరిధిలోని ఎంఈ, ఎంటెక్ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సుల రెండో సెమిస్టర్ మెయిన్, మొదటి, మూడో సెమిస్టర్ మేకప్ పరీక్ష ఫీజును ఈనెల 25వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.500 అపరాధ రుసుముతో 28 వరకు చెల్లించవచ్చన్నారు. పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్‌లో చూడొచ్చని సూచించారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client Smt. Bolla Sridevi, W/o. Venkat Reddy, Aged 45 years, Occ: Housewife, R/o. Flat No. 502, Sri Durga Residency, Surya Vamshi Garden City, Pedda Amberpet, R.R. District, was in the custody of all the original documents relating to her Plot No. 86, admeasuring 200 Sq.yards or 16722 Sq.mtrs. in Sy.No. 54, situated at interior Residential Area, Suryapet Revenue Village, Ward No. 1, Block No. 9, Suryapet District with the boundaries NORTH: Plot No. 85, SOUTH: Plot No. 87 belongs to Ranabothu Saritha, Laxmi, EAST: Plot No. 90, WEST: 33 Feet wide Road, but the **Original Registered Sale Deed bearing document No. 144/2007, Dated 05-03-2007** which stands on the name of my client (containing Cover) has been lost/misplaced by her while going to get Xerox Copies of the same near her House on 18-11-2024 and to that effect my client also taking necessary legal steps to that effect. If any person or person(s) who came across the custody of the said **Original Registered Sale Deed bearing document No. 1446/2007, Dated 05-03-2007 (containing Cover),** pertains to the said Plot be pleased to hand-over to the undersigned or to my client.

Sd/- (K.HARISH REDDY)
(P.SRINIVAS REDDY)
(K.SAI ANIRUDH REDDY)
(M.SRIHARI), Advocates
#H.No. 3-12-74/16,
Behind Karuru Vysya Bank,
GSI Post, Mansurabad, LB.Nagar,
Hyderabad-68, **Ph.No. 9849296949.**